# ద్వితీయోపదేశ కాండము 10వ అధ్యాయము

## మునుపటివాటివంటి రాతి పలకలు

1 ఆ కాలమందు యెహోవా - మునుపటి వాటి వంటి రెండు రాతిపలకలను నీవు చెక్కుకొని కొండయెక్కి నా యొద్దకు రమ్ము.మరియు
నీవు ఒక కఱ్ఱమందసమును చేసికొనవలెను. 2 నీవు పగులగొట్టిన మొదటి పలకల మీదనున్న మాటలను నేను ఈ పలకలమీద
వ్రాసిన తరువత నీవు ఆ మందసములో వాటిని ఉంచవలెనని నాతో చెప్పెను. 3 కాబట్టి నేను తుమ్మకఱ్ఱతో ఒక మందసమును
చేయించి మునుపటివాటివంటి రెండు రాతి పలకలను చెక్కి ఆ రెండు పలకలను చేత పట్టుకొని కొండ యెక్కితిని. 4 ఆ సమాజ
దినమున ఆ కొండమీద అగ్నిమధ్య నుండి తాను మీతో పలికిన పది ఆజ్ఞలను మునుపు వ్రాసినట్టు యెహోవా ఆ పలకలమీద
వ్రాసెను. యెహోవా వాటిని నాకిచ్చిన తరువాత నేనుతిరిగి కొండ దిగివచ్చి 5 నేను చేసిన మందసములో ఆ పలకలను ఉంచితిని.
యెహోవా నాకాజ్ఞాపించినట్లు వాటిని దానిలో నుంచితిని. 6 ఇశ్రాయేలీయులు యహకానీయులదైన బెయేరోతునుండి బయలుదేరి
మోసేరుకు వచ్చినప్పుడు అక్కడ అహరోను చనిపోయి పాతిపెట్టబడెను. అతని కుమారుడైన ఎలియాజరు అతనికి ప్రతిగా యాజకు
డాయెను. 7 అక్కడనుండి వారు గుద్గోదకును గుద్గోదనుండి నీటివాగులుగల దేశమైన యొత్బాతాకును ప్రయాణము చేసిరి. 8 నేటివరకు
జరుగునట్లు యెహోవా నిబంధన మందసమును మోయుటకు, యెహోవా సన్నిధిని నిలుచుటకును, ఆయనను సేవించి ఆయన నామ
మునుబట్టి దీవించుటకును, లేవి గోత్రపువారిని ఆ కాలమున యెహోవా ఏర్పరచుకొనెను. 9 కాబట్టి తమ సహోదరులతో పాటు లేవీ
యులు స్వాస్థ్యమునైనను పొందలేదు. నీ దేవుడైన యెహోవా వారితో చెప్పినట్లు యెహోవాయే వారికి స్వాస్థ్యము. 10 నేను మునుపటి
వలె నలువది పగళ్లును నలువది రాత్రులును కొండమీద ఉండగా యెహోవా ఆ కాలమున నా మనవి ఆలకించి నిన్ను నశింపజేయుట
మానివేసెను. 11 మరియు యెహోవా నాతో ఇట్లనెను- ఈ ప్రజలు నేను వారికిచ్చెదనని వారి పితరులతో ప్రమాణము చేసిన దేశమున
ప్రవేశించి స్వాధీనపరచుకొనునట్లు నీవు లేచి వారి ముందర సాగుమని చెప్పెను.

**Deuteronomy 10 :*God's mercies to Israel after their rebellion.*** 10:1 At that time the LORD said unto me, Hew thee two tables of stone like unto the first, and come up unto me into the mount, and make thee an ark of wood. 10:2 And I will write on the tables the words that were in the first tables which thou brakest, and thou shalt put them in the ark. 10:3 And I made an ark *of* shittim wood, and hewed two tables of stone like unto the first, and went up into the mount, having the two tables in mine hand. 10:4 And he wrote on the tables, according to the first writing, the ten commandments, which the LORD spake unto you in the mount out of the midst of the fire in the day of the assembly: and the LORD gave them unto me. 10:5 And I turned myself and came down from the mount, and put the tables in the ark which I had made; and there they be, as the LORD commanded me. 10:6 And the children of Israel took their journey from Beeroth of the children of Jaakan to Mosera: there Aaron died, and there he was buried; and Eleazar his son ministered in the priest's office in his stead. 10:7 From thence they journeyed unto Gudgodah; and from Gudgodah to Jotbath, a land of rivers of waters. 10:8 At that time the LORD separated the tribe of Levi, to bear the ark of the covenant of the LORD, to stand before the LORD to minister unto him, and to bless in his name, unto this day. 10:9 Wherefore Levi hath no part nor inheritance with his brethren; the LORD *is* his inheritance, according as the LORD thy God promised him. 10:10 And I stayed in the mount, according to the first time, forty days and forty nights; and the LORD hearkened unto me at that time also, *and* the LORD would not destroy thee. 10:11 And the LORD said unto me, Arise, take *thy* journey before the people, that they may go in and possess the land, which I sware unto their fathers to give unto them.

## యెహోవాకు భయపడి నడుచుకొనుము

12 కాబట్టి ఇశ్రాయేలూ, నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయన మార్గములన్నిటిలో నడుచుచు, ఆయనను ప్రేమించి,
నీ దేవుడైన యెహోవాను నీ పూర్ణ మనస్సుతోను నీ పూర్ణాత్మతోను సేవించి, 13 నీ మేలుకొరకు నేడు నేను నీకాజ్ఞాపించు యెహోవా
ఆజ్ఞలను కట్టడలను అనుసరించి నడుచుకొందునను మాట కాక నీ దేవుడైన యెహోవా నిన్ను మరి ఏమి అడుగుచున్నాడు?
14 చూడుము; ఆకాశము, మహాకాశము, భూమియు,అందున్నదంతయు నీ దేవుడైన యెహోవావే. 15 అయితే యెహోవా నీ పితరులను
ప్రేమించి వారియందు ఆనందపడి సమస్త జనములలో వారి సంతానమైన మిమ్ము నేటివలె ఏర్పరచుకొనెను. 16 కాబట్టి మీరు
సున్నతిలేని మీ హృదయమునకు సున్నతి చేసికొని యికమీదట ముష్కరులు కాకుండుడి 17 ఏలయనగా నీ దేవుడైన యెహోవా పరమ
దేవుడును పరమప్రభువునై యున్నాడు. ఆయనే మహాదేవుడు పరాక్రమవంతుడు భయంకరుడైన దేవుడు.ఆయన నరుల ముఖమును
లక్ష్యపెట్టనివాడు, లంచము పుచ్చుకొననివాడు. 18 ఆయన తల్లిదండ్రులు లేనివారికిని విధవరాలికిని న్యాయము తీర్చి, పరదేశియందు
దయయుంచి అన్నవస్త్రముల నన్నుగ్రహించువాడు. 19 మీరు ఐగుప్తుదేశములో పరదేశులైయుంటిరి గనుక పరదేశిని జాలి తలచుడి.

20 నీ దేవుడైన యెహోవాకు భయపడి ఆయనను సేవించి ఆయనను హత్తుకొని ఆయన నామమున ప్రమాణము చేయవలెను
21 ఆయనే నీకు కీర్తనీయుడు. నీవు కన్నులార చూచుచుండగా భీకరమైన ఆ గొప్పకార్యములను నీ కొరకు చేసిన నీ దేవుడు ఆయనే.
22 నీ పితరులు డెబ్బదిమందియై ఐగుప్తునకు వెళ్లిరి.ఇప్పుడు నీ దేవుడైన యెహోవా ఆకాశనక్షత్రములవలె నిన్ను విస్తరింపజేసియున్నాడు.

***An exhortation to obedience.*** 10:12 And now, Israel, what doth the LORD thy God require of thee, but to fear the LORD thy God, to walk in all his ways, and to love him, and to serve the LORD thy God with all thy heart and with all thy soul, 10:13 To keep the commandments of the LORD, and his statutes, which I command thee this day for thy good? 10:14 Behold, the heaven and the heaven of heavens *is* the LORD'S thy God, the earth *also,* with all that therein *is.* 10:15 Only the LORD had a delight in thy fathers to love them, and he chose their seed after them, *even* you above all people, as *it is* this day. 10:16 Circumcise therefore the foreskin of your heart, and be no more stiffnecked. 10:17 For the LORD your God *is* God of gods, and Lord of lords, a great God, a mighty, and a terrible, which regardeth not persons, nor taketh reward: 10:18 He doth execute the judgment of the fatherless and widow, and loveth the stranger, in giving him food and raiment. 10:19 Love ye therefore the stranger: for ye were strangers in the land of Egypt. 10:20 Thou shalt fear the LORD thy God; him shalt thou serve, and to him shalt thou cleave, and swear by his name. 10:21 He *is* thy praise, and he *is* thy God, that hath done for thee these great and terrible things, which thine eyes have seen. 10:22 Thy fathers went down into Egypt with threescore and ten persons; and now the LORD thy God hath made thee as the stars of heaven for multitude.